




సుస్మిత, స్నేహ, అదితిలకు వివిధ విభాగాల్లో బహుమతులు అందజేస్తున్న మండలి ఛైర్మన్ చక్రపాణి, నూకల చిన సత్యనారాయణ

# భావి తరాలకు భారతీయ కళలు

**నారాయణగూడ:** యువ కళాకారులు ఆవిష్కరించిన శాస్త్రీయ నృత్య ఝరి ఆహూతులను కట్టిపడేసింది. నవ్యనాటక సమితి, వై.ఎం.సి.ఎల ఆధ్వర్యంలో నిర్వహించిన 42వ అఖిల భారత శాస్త్రీయ సంగీత, నృత్య పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రదానోత్సవం శనివారం రవీంద్రభారతి వేదికపై నయనానందకరంగా జరిగింది. ఈ సందర్భంగా యువతీ, యువకులు తమ నృత్య విన్యాసాలతో ఆకట్టుకున్నారు. దశావతారాలు.. జాతీయ సమైఖ్యతను చాటుతూ ఆవిష్కరించిన ప్రదర్శనలు కనువిందుగా సాగాయి. సభలో ముఖ్యఅతిథి మండలి ఛైర్మన్ డా.ఎ. చక్రపాణి దేశంలోని అన్ని జాతులను, విభిన్న సంస్కృతులను ఒక వేదికపైకి తీసుకురావడానికి నవ్యనాటక సమితి చేస్తున్న కృషిని అభినందించారు. ఎంపీ లగడపాటి రాజ్‌గోపాల్ మాట్లాడుతూ భారతీయ కళలు, ఉత్కృష్ట సంస్కృతిని భావి తరాలకు అందించాలన్నారు. నూకల చిన సత్యనారాయణ, డా.ఎం శేషగిరిరావు, ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ యు.వి.ఎల్.ఆనంద తదితరులు పాల్గొన్నారు. నవ్యనాటక సమితి అధ్యక్షులు వి.విజయకుమార్ సమితి కార్యక్రమాలను గురించి తెలియజేశారు. కో ఛైర్మన్ బి.ఎన్. మూర్తి తదితరులు సమన్వయకర్తగా వ్యవహరించారు.